క్లుప్తంగా

పరిశుభ్రతతో వ్యాధులకు చెక్


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జోన్-5 కమిషనర్ కృష్ణ

మల్కాపురం: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులకు చెక్ పెట్టవచ్చునని జోన్-5 కమిషనర్ ఆర్జీవీ కృష్ణ అన్నారు. జీవీఎంసీ 59వ వార్డు వాయుపుత్రకాలనీలో శుక్రవారం డ్రై డే ఫ్రై డే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్సీ కృష్ణ పరిసరాల పరిశుభ్రత,దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వారంలో ఒక రోజు డ్రై డే పాటించాలని సూచించారు. ఇంట్లో నీటి నిల్వ ఉంచకూడదన్నారు. నీటి కుండీలపై పైకప్పు తప్పక అమర్చాలన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పారిశుధ్య అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పోలమాంబ పండగ


అమ్మవారికి పూజ చేస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు గుల్లలపాలెం గ్రామదేవత పోలమాంబ అమ్మవారి పండగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమలతో అభిషేకాలు చేశారు. అనంతరం గ్రామస్తుల సహకారంతో తయారు చేయించిన వెండి కిరీటాన్ని ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా అమ్మవారికి అలంకరించారు. భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక


సీఐ బాబుకు వెంకన్న చిత్రపటం అందిస్తున్న నమ్మి శంకర్, చిన్నా యాదవ్

మల్కాపురం: మల్కాపురం సీఐగా గురువారం బాధ్యతలు చేపట్టిన జి.డి.బాబును శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ట్రేడ్ యూనియన్ నాయకులు నమ్మి శంకర్ యాదవ్, బొట్ట చిన్నా యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్ప గుచ్ఛం, వేంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేసి అభినందించారు.

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేక సేవ


క్షీరాభిషేక సేవలో సిరులతల్లి

దాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో కె. శిరీష తెలిపారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.500 చెల్లించిన యెడల పూజకు దంపతులను లేదా ఇద్దరిని అనుమతించనున్నట్టు చెప్పారు. పై పూజలో పాల్గొనదలిచే భక్తులు 0891-2566514, 2711725 నంబర్లలో సంప్రదించవచ్చు. దర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

‘జగనన్న సురక్ష’తో చెంతకే సేవలు

- వైఎస్సార్‌సీపీ ‘పశ్చిమ’ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్
- 61వ వార్డులో లబ్ధిదారులకు 1,500 ధ్రువపత్రాల అందజేత


జగనన్న సురక్ష క్యాంప్‌లో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకే సేవలు అందుతున్నాయని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 61వ వార్డు మల్కాపురం మరడిమాంబ కల్యాణ మండపం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష క్యాంప్ నిర్వహించారు. అతిథిగా ఆయన మాట్లాడుతూ పైసా ఖర్చు లేకుండా ప్రజలకు అవసరమైన వివిధ ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో కుల, ఆదాయ, నివాస, ఫ్యామిలీ మెంబర్ మొదలగు సర్టిఫికెట్ల కోసం ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. నేడు వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారికి ఏం కావాలో అడిగి తెలుసుకుని అన్ని రకాల సేవలు అందిస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, వాటిని పొందేందుకు అవసరమైన ధ్రువపత్రాలను అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆనంద్‌కుమార్ కోరారు. జగన్నన పాలనలో సంక్షేమ ఫలాల ద్వారా ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు.

సేవలు సద్వినియోగం చేసుకోండి

ములగాడ మండల రెవెన్యూ తహసీల్దార్ డి.వీరభద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లభిస్తున్న ఉచిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల చెంతకే సేవలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన అభినందించారు. 61వ వార్డులో 339, 340, 341, 345, 351 సచివాలయాలకు సంబంధించి 1,500 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్వో రాజ్యలక్ష్మి, డీటీ నీలకంఠరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ, పలు వార్డుల కార్పొరేటర్లు కొణతాల సుధ, బల్లా లక్ష్మణరావు, గుండపు నాగేశ్వరరావు, నాయకులు భోగవల్లి నాగభూషణం, కొల్లి నూకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజుల్లోనే సర్టిఫికెట్లు పొందా



గతంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ నెల రోజుల పాటు తిరగాను. ఇప్పుడు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కేవలం మూడు రోజుల వ్యవధిలోనే వాటిని పొందాను. వలంటీర్లు మా ఇంటికొచ్చి వివరాలు నమోదు చేసుకుని ధ్రువపత్రాలు అందించారు.

– హనుమంత్‌రావు, జనతా కాలనీ

ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు



ఆదాయ ధ్రువపత్రం నాకు అవసరం. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వలంటీర్ మా ఇంటికి వచ్చి ఈ సర్టిఫికెట్‌కు సంబంధించిన దరఖాస్తు నింపి సచివాలయం వద్దకు తీసుకెళ్లారు. రెండు రోజుల్లోనే ఆదాయ ధ్రువపత్రాన్ని అందజేశారు. సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

– రమ, మల్కాపురం

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు


లబ్ధిదారుకు సంక్షేమ పథకాల కరపత్రం అందిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. 60వ వార్డు ఇందిరా కాలనీ-2లో శుక్రవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ ఆయన వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి కరపత్రాలు అందించారు. స్థానికుల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సీఎం వైఎస్ జగన్ పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అర్హత ఉంటే చాలని, ప్రభుత్వ పథకాలన్నీ చెంతకే వస్తున్నాయని చెప్పారు. టీడీపీ పాలనలో ఏ పని జరగాలన్నా.. లంచం ఇచ్చుకునే పరిస్థితి ఉండేదన్నారు. నేడు అర్హత ఉంటే ఒక్క పైసా ఖర్చు లేకుండా ప్రతి సంక్షేమ పథకం ఇంటి తలుపు తడుతోందన్నారు. ప్రజల మేలు కోరి సేవ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు జి.ఎల్.వి.నరేష్, కనకమహాలక్ష్మి దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ మళ్ల ధనలత, ఆడారి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు ఏటీఆర్ ప్రతిభా పురస్కారాలు

గోపాలపట్నం: ఆడారి తులసీరావు ట్రస్ట్ తరపున పది, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందివ్వనున్నట్టు విశాఖ డెయిరీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలో అర్హత కలిగిన విద్యార్థులకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆడారి తులసీ రావు జ్ఞాపకార్థం చేపడుతున్న కార్యక్రమంలో విద్యార్థులకు సత్కరించి నగదు పురస్కారాలు అందిస్తామని పేర్కొన్నారు. పదో తరగతిలో 500లకు పైగా మార్కులు వచ్చిన వారు, ఇంటర్‌లో 900మార్కులకు పైగా వచ్చిన వారు ఆయా వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షులకు, వార్డు కార్పొరేటర్లు, సచివాలయ కన్వీనర్లకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. విద్యార్థులు మార్కులు జాబితా, ఆధార్ కార్డు జిరాక్స్ జత చేయాలి. పూర్తి వివరాలకు మర్రిపాలెం వుడాలేఅవుట్ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నేరుగా గాని, 9000818467 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

నేర రహిత సమాజానికి కృషి చేద్దాం

ఎయిర్‌పోర్టు సీఐ బీఎండీ ప్రసాద్


ఎన్‌ఏడీ జంక్షన్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ బీఎండీ ప్రసాద్

గోపాలపట్నం: నేర రహిత సమాజానికి కృషి చేద్దాం.. అందుకు ప్రజల సహకారం అవసరమని ఎయిర్‌పోర్టు సీఐ బీఎండీ ప్రసాద్ అన్నారు. ఎన్ఏడీ ఇందిరా ప్రియదర్శిని కాలనీలో ఉన్న నారాయణ కళాశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో పలు రకాల నేరాలు జరుగుతున్నాయని.. నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రధానంగా సైబర్ క్రైం ఉచ్చులో పడి చాలా మంది డబ్బులు పోగొట్టుకుంటున్నారని వివరించారు. వీటిపై అంతా అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని సూచించారు. దీని వల్ల జీవితాలు నాశమవుతాయన్నారు. విద్యార్థుల ప్రవర్తనను ఉపాధ్యాయులు తల్లి దండ్రులు గమనించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా పోలీసులు, ఎయిర్‌పోర్టు పోలీసులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సర్వీసు పునరుద్ధరించాలని వినతి


గాజువాక ఆర్టీసీ డిపో అధికారికి వినతిపత్రం అందజేస్తున్న కన్నారావు, ఆడారి అప్పారావు

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు జనతాకాలనీ ప్రాంతానికి ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని జనతాకాలనీ ప్రాంత నాయకులు ఆడారి అప్పారావు, కన్నారావు కోరారు. ఈ సమస్యపై శుక్రవారం డిపో అధికారికి వినతి పత్రం అందజేశారు. కొద్దిరోజుల కిందట వరకు తమ ప్రాంతానికి 38జే సర్వీస్ ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గాజువాక, కోరమాండల్,బర్మాకాలనీ,జవహర్‌నగర్,ఇందిరాకాలనీ మీదుగా జనతాకాలనీ వరకు వచ్చేదన్నారు.ఇటీవల ఆ సర్వీస్‌ను నిలిపి వేశారని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. సర్వీసు నిలిచిపోవడం వల్ల తమ ప్రాంత విద్యార్థులు,వృద్ధులు,ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఆయా ప్రాంతాల గ్రామ ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన


శ్రీహరిపురంలో శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ లావణ్య

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు శ్రీహరిపురం ప్రాంతంలో సుమారు రూ.7లక్షల జీవీఎంసీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ శ్రీహరిపురం ప్రాంతంలో సర్వీసు రోడ్డు శిథిలకావడంతో సమస్యను పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఆయన జీవీఎంసీ కమిషనర్, నగర మేయర్‌తో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కృష్ణ, నాయకులు రాంబాబు,సత్యానారాయణ,ఎదురు రాజు,కుమారి,ధర్మాల వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోరు ఏర్పాటుకు భూమిపూజ


బోరు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లక్ష్మణరావు

సింథియా: జీవీఎంసీ 62వ వార్డు ప్రకాష్‌నగర్‌లో ప్రజలు తాగునీటి కష్టాలు తీరనున్నాయి. నూతన బోరు నిర్మాణ పనులను వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు శుక్రవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి చేతిబోర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వార్డులో అభివృద్ధి పనులను దశల వారీగా చేపడుతున్నామని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు మాధవి, అనుదీప్, రావాడ అప్పారావు, జి. లక్ష్మణరావు, నరేష్, నక్కా సూర్యానారాయణ, చింతకాయల రమణ, దాసరి రవి, మోహనరావు, నారాయణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం


సామాజిక భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

సింథియా: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని 63వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సోమాదుల సురేష్ అన్నారు. జీవీఎంసీ 63వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో జీవీఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఇతర సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, కొండవాలు ప్రాంతాల్లో రక్షణ గోడలు, సామాజిక భవనం ఏర్పాటు, తాగునీరు, వీధిదీపాలు వంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ సెక్రటరీ భానోజీరావు, వార్డు యూత్ అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్, నిర్మల ఆనంద్, నరసింహమూర్తి, సూరాడ పెంటారావు, గౌరీశ్వరరావు, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే బాక్సర్లకు శిక్షణ ప్రారంభం


శిక్షణలో పాల్గొన్న బాక్సర్లతో డీఆర్‌ఎం అనూప్‌కుమార్ సత్పతి

విశాఖ స్పోర్ట్స్: రైల్వేస్ బాక్సర్లకు శిక్షణ శిబిరం ఈకోర్సా వాల్తేర్ రైల్వే స్టేడియంలో శుక్రవారం డీఆర్‌ఎం అనూప్‌కుమార్ సత్పతి ప్రారంభించారు. తొలి బౌట్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బాక్సర్ల నైపుణ్యాలు, సామర్థ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఇటువంటి శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయన్నారు. ఈకోర్సా వాల్తేర్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి క్రీడా సదుపాయాలు ఉన్నాయని చెప్పారు. ఆగస్టు 11 వరకు శిక్షణ శిబిరం జరుగుతుంది. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, బాక్సింగ్ శిక్షణార్థులు పాల్గొన్నారు.

శాకంబరి అలంకరణలో త్రిశక్తి అమ్మవార్లు


మహా దుర్గాదేవి


మహా లక్ష్మీదేవి


మహా సరస్వతి


వాసవీ కన్యకాపరమేశ్వరి

ఉక్కునగరం: స్థానిక త్రిశక్తి దేవాలయంలో మహాలక్ష్మి, మహా దుర్గాదేవి, మహా సరస్వతి అమ్మవార్లు శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆషాఢమాసం సందర్భంగా అమ్మవార్లను వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. ఆలయ ప్రధానార్చకులు ఫణిశర్మ నేతృత్వంలో పూజల అనంతరం మహిళలు కుంకుమార్చన చేశారు. విశేష, దీప నక్ష హారతులు, నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ప్రత్యేక అలంకరణలో కన్యకా పరమేశ్వరి

పెదగంట్యాడ: 76వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో కొలువుదీరిన కన్యకా పరమేశ్వరి అమ్మవారు శాకంబరిగా దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ప్రతినిధులు మొగలపల్లి శ్రీమూర్తులు, ముమ్మిడిశెట్టి ముత్యాలశెట్టి ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు.

పోలీసులు దృఢంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు


గౌరవ వందనం స్వీకరిస్తున్న సీపీ త్రివిక్రమ్ వర్మ

దొండపర్తి: పోలీసులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.ఎం.త్రివిక్రమ్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆర్మ్‌డ్ రిజర్వ్ మైదానంలో పోలీస్ సిబ్బంది చేసిన కవాతును సీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కవాతుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని, 8వ బెటాలియన్‌లో ఉన్నపుడు పరేడ్‌కు మరింత ప్రాధాన్యత ఇచ్చేవాడినన్నారు. 2006లో రాష్ట్ర స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పరేడ్ కమాండర్‌గా చేయడం కారణంగా తనకు కవాతుపై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ఏఆర్ సిబ్బంది చేసిన కవాతును, టర్న్ ఔట్‌ను అభినందించారు. ఏఆర్ సిబ్బంది బందోబస్తుల కంటే ఎక్కువగా ప్రిజన్ ఎస్కార్ట్ డ్యూటీలు, గార్డు డ్యూటీలు, వీఐపీ ఎస్కార్ట్‌లు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చక్కగా విధులు నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్ర డీజీపీ కె.వి. రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం సిబ్బంది సంక్షేమ దివాస్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిబ్బందికి శాఖాపరమైన అంశాలలో ఏదైనా సమస్య ఉంటే నెలలో కచ్చితంగా ఒక శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహిస్తామని వివరించారు. సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తామని, ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే దాని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం గ్రీవెన్స్ ఏర్పాటు చేసి 11 మంది నగర ఏఆర్ సిబ్బంది నుంచి వినతులు తీసుకొని వాటి పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ-1 విద్యాసాగర్‌నాయుడు, ఏడీసీపీ(అడ్మిన్) ఎం.ఆర్.కె.రాజు, ఏడీసీపీ(ఎస్‌బీ) ఇ.నాగేంద్రుడు, ఏడీసీపీ(ఏఆర్) కె.సుబ్రహ్మణ్యం, ఏసీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గంగవరం పోర్టు యాజమాన్యం వైఖరి మార్చుకోవాలి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తికి నష్టం కలిగించేలా ఉన్న గంగవరం పోర్టు యాజమాన్యం వైఖరిని మార్చుకోవాలని స్టీల్ సీఐటీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.టి.దాస్, యు.రామస్వామి హితవు పలికారు. యూనియన్ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సముద్ర మార్గం ద్వారా ప్లాంట్‌కు వచ్చే ముడి పదార్థాలను దిగుమతి చేసుకోవడానికి వీలుగా ఉంటుందని నాడు ప్లాంట్ యాజమాన్యం గంగవరం పోర్టు నిర్మాణానికి భూములను ఇచ్చిందన్నారు. ఆనాడు ప్రభుత్వం 10 శాతం వాటాను కలిగి ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పరిగణనలోనికి తీసుకునేదన్నారు. ఆ వాటాను రాష్ట్ర ప్రభుత్వం కోల్పోవడం వల్ల అదానీ యాజమాన్యం ప్లాంట్ ఉత్పత్తికి నష్టం కలిగేలా వ్యవహరిస్తోందన్నారు. తక్షణం ఆ చర్యలను ఆపకపోతే ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరాజు, గంగాధర్, మరిడయ్య, టి. పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆధార్, ఈ శ్రమ్ కార్డు క్యాంపు రేపు

గాజువాక : గాజువాక లయన్స్ క్లబ్, ప్లానెట్ 9 సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 16న ఉచిత ఆధార్, ఈ శ్రమ్ కార్డు క్యాంపులను నిర్వహించనున్నట్టు లయన్స్ క్లబ్ ప్రతినిధులు సత్యాల కోటేశ్వరరావు, బలివాడ సత్యారావు తెలిపారు. ఆదివారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో ఐదేళ్ల లోపు పిల్లలకు ఉచితంగా ఆధార్ నమోదు చేస్తారన్నారు. ఈ శ్రమ్ కార్డు చేయించుకోదలచినవారు తమ బ్యాంక్ పాస్ బుక్‌ను తీసుకురావాలని సూచించారు. వివరాల కోసం 9989087875 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కల్యాణం.. కమనీయం


తలంబ్రాల ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శుక్రవారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను అధిష్టంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ,తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు. అర్చకులు పవన్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉక్కు దీక్షలకు కాంగ్రెస్ నాయకుల సంఘీభావం


దీక్ష శిబిరంలో పాల్గొన్న కార్మికులు

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు పరిశ్రమ అమ్మకపు ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపడుతున్న రిలే నిరాహార దీక్షల్లో 883వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం దీక్ష శిబిరంలో కాంగ్రెస్ నాయకులు వేగి వెంకటేష్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు గొంప గోవింద్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు లక్కరాజు రామారావు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. వేగి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ప్రత్యక్ష ఆందోళనకు దిగుతుందన్నారు. త్వరలోనే రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఉక్కు పరిరక్షణ కోసం పాదయాత్ర చేస్తారని, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఉక్కు పరిరక్షణ కోసం విశాఖ వస్తారని తెలిపారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

కేంద్రం దృష్టికి గంగవరం పోర్టు కార్మికుల సమస్యలు

పెదగంట్యాడ: అదానీ గంగవరం పోర్టు కార్మికుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు అన్నారు. గంగవరం పోర్టు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పోర్టు వంతెన దరి స్టీల్‌ప్లాంట్ ఆస్పత్రి వద్ద చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. కార్మికుల ఆందోళనకు మద్దతు పలికారు. ఆయన మాట్లాడుతూ పోర్టు కార్మికుల సమస్య చాలా సున్నితమైందన్నారు. 11 రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కార్మికులు, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రెండు రోజుల్లో ఢిల్లీ వెళ్లి ఎంపీ జీవీఎల్ నరసింహారావును కలుస్తామన్నారు. అవసరమైతే ఒకరిద్దరు కార్మికులను తన సొంత ఖర్చులతో ఢిల్లీ తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. కార్యక్రమంలో పేర్ల అప్పారావు, రంజిత్, సత్యానందం, తాతారావు, వాసుపల్లి ఎల్లాజీ, నొల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.